కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీ ఆంజనేయ నవరత్నమాలా స్తోత్రమ్

--- భావార్థముతో ---

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



వాల్మీకి రామాయణమునకు సుందరకాండ తలమానికము. సుందరకాండ సారమైన తొమ్మిది శ్లోకములతో ఏర్పడినదే శ్రీ ఆంజనేయ నవరత్నమాలా స్తోత్రము.

రత్నములవంటి తొమ్మిది శ్లోకములను ఒక మాలగా కూర్చి శ్రీ ఆంజనేయ స్వామికి సమర్పించబడినదే ఈ స్తోత్రము.

ఈ తొమ్మిది శ్లోకములు తొమ్మిది గ్రహములకు చెందునని చెప్పబడినది. ఇవి శ్రీ ఆంజనేయస్వామి వారి వైభవము. స్వామివారికి నవ గ్రహములతో గల సంబంధమును తెలియబర్చును.

ఈ స్తోత్రము పారాయణ చేసినవారికి శ్రీ ఆంజనేయస్వామి వారి అనుగ్రహంతో బాటు నవగ్రహముల అనుగ్రహంకూడా లభిస్తుందని చెప్పబడినది.

శ్లోకము తత్ సంబంధిత గ్రహము, రత్నముల వివరములు స్తోత్రంలో తెలుపబడినవి. నవగ్రహములకు ఆయా శ్లోకములతో జపము చేసి ఫలితం పొందవచ్చునని చెప్పబడినది.

Kiron Type Institute

శ్రీ ఆంజనేయ నవరత్నమాలా స్తోత్రమ్

(శ్రీమద్రామాయణే సుందరకాండే)

మాణిక్యం - సూర్యుడు

01. తతో రావణనీతాయాః సీతాయాశ్శత్రుకర్శనః।
ఇయేష పదమన్వేష్టుం చారణా చరితే పథిః॥

అనంతరము అరివీర భయంకరుడై ఆంజనేయుడు రావణాపహృతయైన సీతజాడను అన్వేషించుటకై చారణాది దివ్యజాతులవారు సంచరించు ఆకాశ మార్గమున వెళ్ళుటకు నిశ్చయించు కొనెను.

ముత్యం - చంద్రుడు

02. యస్య త్వేతాని చత్వారి వానరేంద్ర యథా తవ।
స్మృతిర్మతీర్ధృతిర్దాక్ష్యం స కర్మసు న సీదతి॥

నీవలే గట్టి ధైర్యము, దూరదృష్టి, సమయస్ఫూర్తి, పటుత్వముగలవాడు తన కార్యసిద్ధి యందు ఎన్నడును వైఫల్యమును పొందడు.

ప్రవాలం - కుజుడు

03. అనిర్వేదః శ్రియో మూలం అనిర్వేదః పరం సుఖం।
అనిర్వేదో హి సతతం సర్వార్థేషు ప్రవర్తకః॥

దిగులుపడకుండ ఉత్సాహముతో నుండుటవలన కార్యసిద్ధియు, పరమ సుఖము కలుగును. ఎల్లవేళలను, అన్ని సందర్భములలో ఉత్సాహము కలిగి యుండుటయే శ్రేయస్కరము.

మరకతం - బుధుడు

04. నమోస్తు రామాయ సలక్ష్మణాయ
దేవ్యై చ తస్యై జనకాత్మజాయై।
నమోస్తు రుద్రేంద్రయమానిలేభ్యః
నమోస్తు చంద్రార్క మరుద్గణేభ్యః॥

శ్రీరామునకు నమస్కారము. జనకసుతయైన సీతామాతకు ప్రణతి. లక్ష్మణునకు నమస్కారము. రుద్రునకు, ఇంద్రునకు, యమునకు, వాయుదేవునకు నమస్కారములు. సూర్యచంద్రులకును మరుద్దేవతలకును నమస్కారములు.

పుష్యరాగం - గురుడు

05. ప్రియాన్న సంభావేదుఃఖం అప్రియాదధికం భయం।
తాభ్యాం హియే వియుజ్యంతే నమస్తేషాం మహాత్మనాం॥

ప్రియము ప్రాప్తించినప్పుడు దుఃఖము కలుగదు. అప్రియము ఎదురైనప్పుడు మిక్కిలి భయము కలుగును. ఇది సామాన్యుల లక్షణము. ఈ ద్వంద్వములకు అతీతులైనవారు మహాత్ములు. అట్టివారికి నమస్కారము.

హీరకం - శుక్రుడు

06. రామః కమలపత్రాక్షః సర్వసత్త్వమనోహరః।
రూపదాక్షిణ్యసంపన్నః ప్రసూతో జనకాత్మజే॥

ఓ జానకీ! శ్రీరాముడు కమలపత్రముల వంటి కన్నులుగలవాడు. తన నిరుపమాన కాంతిచే సమస్త ప్రాణులకును ఆనందమును గూర్చువాడు. పుట్టుకతోనే అతడు చక్కని దేహసౌందర్యము, గుణసంపదయు గలవాడు.

ఇంద్రనీలం - శని

07. జయత్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః।
దాసోహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్ట కర్మణః
హనుమాన్ శత్రుసైన్యానాం నిహంతా మారుతాత్మజః॥

మహా బలసంపన్నుడైన శ్రీరామునకు జయము. మిక్కిలి పరాక్రమ శాలియైన లక్ష్మణ స్వామికి జయము. అసహాయ శూరుడు, కోసలదేశ ప్రభువు ఐన శ్రీరామునకు నేను దాసుడను.

గోమేదికం - రాహువు

08. యద్యస్తి పతిశుశ్రూషా యద్యస్తి చరితం తపః।
యది వాస్త్యేకపత్నీత్వం శీతో భవ హనూమతః॥

నేను పతి సేవా పరాయణనే ఐనచో, తప మాచరించి యున్నచో, నేను నిష్కలంక పతివ్రతనైనచో ఓ అగ్నిదేవా! హనుమంతుని చల్లగా చూడుము.

వైడూర్యం - కేతువు

09. నివృత్తవనవాసం తం త్వయా సార్ధమరిందమం।
అభిషిక్తమయోధ్యాయాం క్షిప్రం ద్రక్ష్యసి రాఘవం॥

శత్రుమర్ధనుడైన శ్రీరాముడు వనవాసము ముగిసిన పిమ్మట నీతోగూడి అయోధ్య యందు పట్టాభిషిక్తుడగుటను నీవు త్వరలోనే చూడగలవు.

- - - = = = - - -

-- ఇతి శ్రీ ఆంజనేయ నవరత్నమాలా స్తోత్రమ్ సంపూర్ణమ్ --

- = - = -



మనోజవం మారుత తుల్యవేగం జితేన్ద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్।
వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి॥



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)